నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
31 జనవరి 2024
పేజీలు 8

## సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్

నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2023 హైదరాబాద్‌లోని ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌సీఆర్ఐ) అసిస్టెంట్ ప్రొఫెసర్ షాలినికి లభించింది. లక్నోలో డిసెంబర్ 18న నిర్వహించిన జీపీసీసీ -2023 కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డును సెక్రటరీ అందజేశారు. మౌఖిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతిని కూడా ఆమె అందుకున్నారు.

# ఏడాది కాలం.. ఆదాయ, వ్యయాల సమాహారం

## బడ్జెట్ పదజాలం

- బడ్జెట్ అనే మాట 1733 నుంచి వాడుకలో ఉంది.
- ప్రపంచంలో బడ్జెట్‌ను మొదటి సారిగా 1773లో ఫ్రాన్స్‌లో ప్రవేశ పెట్టారు.
- బ్రిటిష్ కాలంలో 1860 ఏప్రిల్ 7న బెంగాల్ రాష్ట్రానికి మాత్రమే బడ్జెట్‌ను జేమ్స్ విల్సన్ ప్రవేశ పెట్టారు.
- కేంద్ర పాలిత ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌ను ప్రవేశపెడతాయి. రాజ్యాంగంలో బడ్జెట్ అనే పదం లేనప్పటికీ దీనికి ప్రత్యామ్నాయంగా 'వార్షిక ఆదాయ, వ్యయ నివేదిక (Annual Financial Statement)' అని అంటారు.
- ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 కాలం ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించింది.
- రాజ్యాంగంలోని 112వ ప్రకరణ ప్రకారం లోక్‌సభలో వార్షిక ఆర్థిక ప్రకటనను ప్రవేశ పెడతారు.
- ఆర్థిక మంత్రిత్వ శాఖలో అంతర్భాగమైన డిపార్టమెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అఫైర్స్ అధికారులు అత్యంత గోప్యంగా దీన్ని తయారు చేస్తారు.

**లక్ష్యాలు**

- ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం
- ఎప్పటికప్పుడు పన్ను రేట్లు మారుస్తూ నిధులను సమీకరించడం
- ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూ ధరల స్థిరీకరణకు తోడ్పటం
- దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ రంగాలకు నిధులను కేటాయించడం.
- ఆర్థిక, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం
- మూలధన కల్పనను పెంపొందించడం




- అంతర్జాతీయ లోటును తగ్గించడం
- బడ్జెట్ పత్రాలు ప్రారంభంలో తోలు సంచిలో తర్వాత సూట్‌కేసుల్లో, బ్యాగుల్లో, ఎర్రటి వస్త్రాల్లో, ఆ తర్వాత కొవిడ్ కాలంలో డిజిటల్ రూపంలోకి తీసుకెళ్లారు.
- డిజిటల్ బడ్జెట్‌ను మొదటిసారిగా 2021, ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.
- ఎటువంటి కాగితాలు లేకుండా ట్యాబ్‌లో చూసుకుంటూ చదివారు. కాగిత రహిత లేదా పేపర్‌లెస్ బడ్జెట్ వరుసగా మూడు సార్లు డిజిటల్ బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.
- అమృత్‌కాల్ బడ్జెట్ అంటే వందేళ్ల స్వాతంత్ర్య భారతానికి మార్గం వేస్తూ దీర్ఘకాలిక లక్ష్యాలతో రూపొందించిన బడ్జెట్. దీన్నే మొదటి అమృత్‌కాల్ బడ్జెట్ (2023-24) అని అభివర్ణించారు.
- ఢిల్లీలో 2021లో 75వ స్వాతంత్ర్య వేడుకల్లో తొలిసారి అమృత్‌కాల్ అనే పదాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఉపయోగించారు.

**అధికరణలు (ఆర్టికల్స్)**

- 112- కేద్ర బడ్జెట్
- 116- కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్
- 202- రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించింది
- 216- రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్

**కమిటీలు**

- **అక్వర్త్ కమిటీ:** ఈ కమిటీని 1921లో ఏర్పాటు చేశారు. ఈ కమిటీ నివేదికను అనుసరించి 1924 నుంచి సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరుచేశారు. 1924 నుంచి 2017 వరకు రైల్వే శాఖ మంత్రి బడ్జెట్‌ను ప్రత్యేకంగా ప్రవేశ పెట్టారు.
- మొదటి రైల్వే శాఖ మంత్రి జాన్ మథాయ్
- ప్రస్తుత (39వ) రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- రైల్వే బడ్జెట్‌ను ఆర్థిక సర్వేకు ముందు ప్రవేశ పెట్టేవారు. తర్వాత వరుసగా ఆర్థిక సర్వే, కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నారు.
- **ఆర్థిక సర్వే:** గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను తెలియజేసేదే ఆర్థిక సర్వే. ఇది వాస్తవిక విషయాల గురించి చెబుతుంది. ఈ ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక ముఖ్య ఆర్థిక సలహాదారు చేస్తారు. ప్రస్తుత కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా అనంత నాగేశ్వర్ ఉన్నారు.
- **బిబేక్ దేబ్రాయ్ కమిటీ:** ఈ కమిటీ సూచనల మేరకు సాధారణ బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను విలీనం చేశారు.
- **బిమల్ జలాన్ కమిటీ:** ఈ కమిటీ సూచనల మేరకు 2017-18 నుంచి ప్రణాళిక వ్యయం, ప్రణాళికేతర వ్యయం తొలగించారు.
- **అక్వర్త్ విజయ్ కేల్కర్ కమిటీ:** 2013, సెప్టెంబర్ 1న ఏర్పాటు చేశారు. ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్) చట్టం అమలు విధానంపై టాస్క్ ఫోర్స్‌ను విజయ్ కేల్కర్ అధ్యక్షతన కమిటీని నియమించారు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం ఇష్టానుసారంగా అప్పులు చేయడం, ఖర్చు చేయడం కుదరదు. ఇది అప్పులు, వ్యయాలపై నియంత్రణ కమిటీ.
- ఎఫ్ఆర్‌బీఎంను ఏర్పాటు చేసి 12 సంవత్సరాలైన సందర్భంగా ఎన్‌కే సింగ్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈయన 15వ ఆర్థిక సంఘానికి చైర్మన్‌గా ఉన్నారు.
- బడ్జెట్ నుంచి నిధులను ఖర్చు పెట్టడానికి 3 రకాల ఖాతాలు ఉంటాయి.
- **సంఘటిత నిధి/ ఏకీకృత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్):** ఆర్టికల్ 266 ప్రకారం అన్ని రకాల వసూలైన ఆదాయాలు, రుణాల ద్వారా వచ్చిన ఆదాయాలు ఈ నిధి కింద జమ అవుతాయి. ఈ నిధి నుంచి ఖర్చు చేయడానికి పార్లమెంట్ అనుమతి అవసరం. దీన్ని సాధారణ బడ్జెట్ అంటారు. ఇది ప్రభుత్వ ఖాతాలన్నింటిలో ముఖ్యమైనది. ప్రతి రాష్ట్రం ఒకే విధమైన నిబంధనలతో సొంత కన్సాలిడేటెడ్ ఫండ్‌ను కలిగి ఉంటుంది. ఈ నిధులను కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆడిట్ చేస్తుంది. వీటి నిర్వహణపై చట్టసభలకు నివేదిస్తుంది.
- **ఆగంతుక నిధి/ ఆకస్మిక నిధి (కంటిన్‌జెన్సీ ఫండ్):** అత్యవసర పరిస్థితుల కోసం నిల్వ ఉంచే నిధిని ఆగంతుక నిధి అంటారు. ఈ నిధి రాష్ట్రపతి ఆధీనంలో ఉంటుంది. ఈ నిధులను ఖర్చు చేసిన తర్వాత పార్లమెంట్ అనుమతి అవసరం.
- ఆకస్మిక నిధి నుంచి ఖర్చు చేసిన వెంటనే రిఫండ్ చేయాలి.
- భారత రాజ్యాంగం అర్టికల్ 267(1) ప్రకారం కేంద్ర ఆకస్మిక నిధిని ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వ ఖాతా (పబ్లిక్ అకౌంట్): ప్రజలు ప్రభుత్వం దగ్గర ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), చిన్న మొత్తాల పొదుపు తదితర అంశాల్లో ప్రభుత్వమే ఒక బ్యాంకులా వ్యవహరిస్తుంది.
- పబ్లిక్ అకౌంట్‌లోని డబ్బులకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. దీని నుంచి నిధుల వాడుకునే అధికారం ప్రభుత్వానికే ఉంటుంది. దీని నుంచి ఖర్చు చేయడానికి పార్లమెంట్ అనుమతి అవసరం లేదు.

**ఆర్థిక బిల్లు:** ఇది పన్నులకు సంబంధించింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి నిధుల కోసం కొత్తగా పన్నులు వేయడం, పన్ను రేట్లను పెంచడం/ తగ్గించడం/ యథా విధిగా కొనసాగించడానికి ఉద్దేశించిన బిల్లు. ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన ఈ బిల్లు చట్టబద్ధత కల్పిస్తుంది. పార్లమెంట్ రూల్స్ ప్రకారం ఒక ఆర్థిక బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే 75 రోజుల్లోగా అనుమతించాలి.

- **వినియోగ బిల్లు (అప్రాప్రియేషన్ బిల్లు):** బడ్జెట్‌కు సంబంధించిన కీలక బిల్లు. ఎందుకంటే ఇది లేకుండా ప్రభుత్వ సంఘటిత నిధి నుంచి ఖర్చుచేయలేదు. అధికార శాసనంగా కొనసాగుతున్న వినియోగ బిల్లు ఆమోదం తర్వాతే కేంద్ర సంఘటిత నిధి నుంచి ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది.

## బడ్జెట్ పరిణామ క్రమం

- దేశంలో మొదటి బడ్జెట్‌ను ఈస్టిండియా కంపెనీ 1860 ఏప్రిల్ 7న బెంగాల్ ప్రాంతానికి వర్తించేలా ప్రవేశ పెట్టింది.
- దేశంలో బెంగాల్ రాష్ట్రంలో మొదటిసారి బడ్జెట్ 1860 ఫిబ్రవరి 18న జేమ్స్ విల్సన్ ప్రవేశ పెట్టారు.
- 1909 నుంచి దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో
- వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ప్రారంభించాయి.
- స్వాతంత్ర్యానంతరం మొదటి బడ్జెట్‌ను ఆర్‌కే షణ్ముగం శెట్టి 1947 నవంబర్ 26న ప్రవేశ పెట్టారు.
- గణతంత్ర భారతదేశంలో తొలి బడ్జెట్‌ను 1950, ఫిబ్రవరి 28న ఆర్థిక మంత్రి జాన్ మథాయ్ ప్రవేశ పెట్టారు.
- దేశంలో 1947 నుంచి 2022-23 వరకు 92 సార్లు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. వీటిలో 74 సాధారణ లేదా వార్షిక బడ్జెట్‌లు, 14 మధ్యంతర బడ్జెట్‌లు, 4 మినీ బడ్జెట్‌లు.
- దేశంలో మొదటిసారి మినీ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు.
- 1921లో అక్వర్త్ కమిటీని ఏర్పాటు చేశారు.
- 1924 నుంచి సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరు చేశారు.
- 2017 నుంచి రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌లో బిబేక్ దేబ్రాయ్ కమిటీ సూచనల మేరకు విలీనం చేశారు.
- 1991-92లో తాత్కాలిక బడ్జెట్‌ను, తుది బడ్జెట్‌ను వేర్వేరు పార్టీలకు చెందిన ఆర్థిక మంత్రులు ప్రవేశ పెట్టారు. తాత్కాలిక బడ్జెట్‌ను బీజేపీ నేత యశ్వంత సిన్హా, తుది బడ్జెట్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టారు.
- 1999 నుంచి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంత్ సిన్హా సాయంత్రం 5 గంటలకు బదులు ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం ప్రారంభించారు.
- గతంలో రైల్వే బడ్జెట్, ఆర్థిక సర్వే, బడ్జెట్‌ను వరుస క్రమంలో ప్రవేశ పెట్టారు.

**2017 బడ్జెట్ ముఖ్యమైన మార్పులు**

- 2017-18 నుంచి ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. కారణం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం, చర్చించడం, ఆమోదించడం, అమల్లోకి రావడం వీలుంటుంది.
- 2017 నుంచి సాధారణ బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను విలీనం చేశారు.
- 2017 నుంచి ఫిబ్రవరి 28కు బదులు ఫిబ్రవరి 1 నుంచి ప్రవేశ పెట్టారు.
- ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాలను మూలధన, రెవెన్యూ ఖర్చుగా బిమల్ జలాన్ కమిటీ సిఫారసుల మేరకు మార్చారు.
- వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన తొలి రాష్ట్రం కర్ణాటక.
- దేశంలో తొలి బడ్జెట్‌ను స్వాతంత్ర్యానంతరం షణ్ముగం శెట్టి రూ.197 కోట్ల అంచనా వ్యయంతో 1947, నవంబర్ 26న ప్రవేశపెట్టారు. అంచనా ఆదాయం రూ. 171 కోట్లు. అంచనా వ్యయం రూ.197 కోట్లు. తంతి తపాలా ద్వారా ఆదాయం రూ.15.9 కోట్లు, రక్షణ కోసం కేటాయించింది రూ.92.74 కోట్లు. దేశ విభజన, ఆహారధాన్యాల కొరత, కరువు కాటకాలు, కాందిశీకుల లాంటి సమస్యలతో సతమతమవుతున్న సమయంలో ఈ బడ్జెట్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచడం, దేశరక్షణను పటిష్ట పరచడం, పౌర సదుపాయాల కల్పనపై ప్రధాన దృష్టి పెట్టారు.

**బడ్జెట్ బ్రీఫ్‌కేసు**

- ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బ్రిటిష్ కాలం నుంచి వస్తున్న సంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చి ఎర్రటి పట్టు వస్త్రంలో చుట్టిన పార్సిల్ లాంటి బడ్జెట్ పత్రాలతో లోక్‌సభలో అడుగు పెట్టారు. ఈ విధానం భారత సంప్రదాయ 'బహీ ఖాతా (లెడ్జర్)'లో పెట్టుకొని పార్లమెంటులోకి వచ్చారు. దీనిపై మూడు సింహాల రాజ ముద్ర కూడా ఉంది. గతంలో గోధుమ రంగుతో కూడిన బ్రీఫ్‌కేసులో బడ్జెట్ పత్రాలతో వచ్చేవారు.
- బడ్జెట్ ప్రతులను లెదర్ సూట్‌కేసులో తీసుకొచ్చే సంప్రదాయాన్ని 1860లో విలియం గ్లాడ్‌స్టోన్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ లెదర్ బ్యాగ్‌ను గ్లాడ్‌స్టోన్ బాక్స్ అని పిలిచేవారు.
- రాబడి వ్యయాన్ని బట్టి 1. మిగులు బడ్జెట్, 2. లోటు బడ్జెట్ 3. సంతులిత బడ్జెట్ అని వర్గీకరించారు.
- కాల వ్యవధిని బట్టి 1. సాధారణ వార్షిక బడ్జెట్ (12 నెలల కాలం)

2. తాత్కాలిక బడ్జెట్ (నాలుగు నెలల కాలానికి )
3. మధ్యంతర బడ్జెట్- మిగులు బడ్జెట్ మొత్తం రాబడి కంటే మొత్తం వ్యయం తక్కువగా ఉంటే దాన్ని మిగులు బడ్జెట్ అంటారు.

- మిగులు బడ్జెట్ ఆర్థిక వ్యవస్థ స్థబ్దతకు దారి తీస్తుంది.
- ద్రవ్యోల్బణ కాలంలో మిగులు బడ్జెట్ విధానాన్ని అనుసరించాలి.
- **లోటు బడ్జెట్:** బడ్జెట్‌లోని మొత్తం రాబడి కంటే మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే దాన్ని లోటు బడ్జెట్ అంటారు.
- ఆర్థికమాంద్యం కాలంలో లోటు బడ్జెట్ విధానాన్ని అనుసరించాలి.
- లోటు బడ్జెట్ ఆవశ్యకతను గురించి తెలిపిన ఆర్థిక వేత్త జేఎం కీన్స్.

**ఆర్థిక మాంద్యం**

- ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి, ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయ స్థాయి, డిమాండ్, సప్లయ్, ధరలు, కొనుగోలు శక్తి, వినియోగం, జీవన ప్రమాణ స్థాయి మొదలైన ఆర్థికపరమైన అంశాలన్నీ పడిపోవడాన్ని ఆర్థిక మాంద్యం అంటారు.
- 1929-30లో ప్రపంచంలో ముఖ్యంగా పెట్టుబడిదారీ సంపన్న దేశాల్లో 'గొప్ప ఆర్థిక మాంద్యం' సంభవించింది.
- ఆర్థిక మాంద్యం సోకని దేశం రష్యా (సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఉండటం వల్ల ప్రైవేట్ ఉత్పత్తి, ప్రైవేట్ వ్యాపారం లేవు కాబట్టి).
- ఆర్థిక మాంద్యం అనేది పెట్టుబడిదారీ దేశాల్లో సంభవించే వ్యాపార చక్రాల్లో సౌభాగ్యం తిరోగమనం ఆర్థిక మాంద్యం పురోగమనం సౌభాగ్యం.. ఇలా సంభవిస్తాయి.
- ఆర్థికమాంద్యం నుంచి బయట పడటానికి కీన్స్ అనే ఆర్థికవేత్త సూచించిన పరిష్కార మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం అంటే లోటును అనుసరించడం.
- లోటు బడ్జెట్‌కు అధిక ప్రాముఖ్యం ఇచ్చిన ఆర్థికవేత్త కీన్స్.

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605



మిగతా 6వ పేజీలో...